No. of Printed Pages : **6**

**6102**

Register Number | | | | | | | |

# Language — Part I — TELUGU

Time Allowed : 3.00 Hours ] [ Maximum Marks : 100

**సూచనలు :** (1) ప్రశ్న పత్రిక ముద్రణము సరిగ్గా ఉన్నదా అని చూడుము. ముద్రణలో ఏదేని కొరత ఉన్నప్పుడు వెంటనే మీ గది విచారకునికి తెలియజేయుము.

(2) రాయడానికి మరియు అండర్‌లైన్ చేయడానికి **నీలం** లేదా **నలుపు** రంగు సిరా మాత్రమే ఉపయోగించండి.

**భాగము - I / PART - I**

**(15 మార్కులు) / (15 Marks)**

ఈ క్రింది వానికి **సరైన** సమాధానాలు ఎంచుకోండి. **15x1=15**

Choose the **correct** answer.

**1.** "ప్రణవం" అను పదమునకు అర్థము __________.

(అ) ప్రయాణం (ఆ) ఓంకారం (ఇ) ప్రార్థన

**2.** "వృక్షం" అను పదమునకు పర్యాయ పదాలు __________, __________.

(అ) తరువు, మహీరుహం (ఆ) అరణ్యం, కాంతారం (ఇ) తోట, వనం

**3.** "పాలు" అను పదమునకు నానార్థాలు __________, __________.

(అ) ద్రవం, ద్రావణం (ఆ) చెట్టు రసం, భాగం (ఇ) అమృతం, జీవం

**4.** "ఆర్య" అను పదమునకు వికృతి వ్రాయుము.

(అ) అరువు (ఆ) అచ్చు (ఇ) అయ్య

**5.** "సత్తు" అను పదమునకు ప్రకృతి వ్రాయుము.

(అ) సత్యం (ఆ) శక్తి (ఇ) సంధ్య

6. "అత్యుత్తమ" అను పదమును విడదీసి వ్రాయుము.

(అ) అత్యు+ఉత్తమ (ఆ) అతి+యుత్తమ (ఇ) అతి+ఉత్తమ

7. "రాజవంశోత్తమ" అనునది __________ సంధి.

(అ) సవర్ణదీర్ఘ సంధి (ఆ) గుణ సంధి (ఇ) యణాదేశ సంధి

8. కాలాలు ఎన్ని రకాలు ?

(అ) 4 (ఆ) 3 (ఇ) 6

9. క్రింది వానిలో మహతీవాచకము ఏది ?

(అ) పార్వతి (ఆ) పరమేశ్వరుడు (ఇ) పండు

10. క్రింది వానిలో ఇంద్రగణం ఏది ?

(అ) మ గణం (ఆ) న గణం (ఇ) ర గణం

11. క్రింది వానిలో సంయుక్తాక్షరం ఏది ?

(అ) చెట్టు (ఆ) దివ్య (ఇ) పల్లె

12. కొఱకున్, కై __________ ఏ విభక్తి ప్రత్యయాలు.

(అ) చతుర్థీ విభక్తి (ఆ) పంచమీ విభక్తి (ఇ) షష్ఠీ విభక్తి

13. క్రింది వానిలో నిత్యఏకవచన పదము ఏది ?

(అ) వెండి (ఆ) బావి (ఇ) కిటకీ

14. ఉ, ఏ, ఐ అను వానిలో త్రికము ఏది ?

(అ) ఉ (ఆ) ఏ (ఇ) ఐ

15. క్రింది వానిలో తెలుగు సంధి ఏది ?

(అ) సవర్ణదీర్ఘ సంధి (ఆ) గుణ సంధి (ఇ) అకార సంధి

## భాగము - II / PART - II

**(18 మార్కులు) / (18 Marks)**

### విభాగము - 1 / SECTION - 1

ఈ క్రింది వానిలో **ఏవేని నాలుగు** ప్రశ్నలకు జవాబులిమ్ము. **4x2=8**
Answer **any four** questions from the following.

**16.** కవి దేనిని "నయాగరా జలపాత హోరులా" ఉందని వర్ణించారు ?

**17.** ఎటువంటి చదవు వంశానికి తెగులు వంటిది ?

**18.** రంతిదేవుడు బ్రాహ్మణునికి ఏమి దానం చేశాడు ?

**19.** తిరుపతిలో వెలసిన గ్రామదేవత ఎవరు ?

**20.** నందగోపునికి ఆ ఆవంటే ఎందుకంత ఇష్టం ?

**21.** లలితాంబికకు లభించిన పురస్కారాలను తెలపండి.

### విభాగము - 2 / SECTION - 2

ఈ క్రింది వానిలో **ఏవేని ఐదు** ప్రశ్నలకు జవాబులిమ్ము. **5x2=10**
Answer **any five** questions from the following.

**22.** యణాదేశ సంధి సూత్రమును వ్రాయుము.

**23.** మహద్వాచకము అనగానేమి ? ఉదాహరణ ఇమ్ము.

**24.** కాలాలు ఎన్ని ? అవి ఏవి ?

**25.** గుణ సంధి సూత్రమును వ్రాయుము.

**26.** బహువ్రీహి సమాసమును నిర్వచించి, ఉదాహరణ ఇమ్ము.

**27.** ఆచ్ఛికం అనగానేమి ? ఉదాహరణ ఇమ్ము.

**28.** సంధి అనగానేమి ? ఉదాహరణ ఇమ్ము.

## భాగము - III / PART - III

**(18 మార్కులు) / (18 Marks)**

### విభాగము - 1 / SECTION - 1

**ఏవేని రెండు** ప్రశ్నలకు జవాబులిమ్ము. **2x3=6**

Answer **any two** questions from the following.

**29.** పానుగంటి లక్ష్మీనరసింహారావుగారి గురించి పేర్కొనండి.

**30.** కొన్ని పౌరాణిక గేయాలను పేర్కొనండి.

**31.** నదిపై నిర్మించే ఆనకట్ట వలన ప్రయోజనాలేవి ?

### విభాగము - 2 / SECTION - 2

**ఏవేని రెండు** ప్రశ్నలకు జవాబులిమ్ము. **34**వ ప్రశ్న **తప్పక** రాయవలెను. **2x3=6**

Answer **any two** questions. Q.No. **34** is **compulsory**.

**32.** బసవేశ్వరుని పెండ్లి సందర్భంగా కవి పేర్కొన్న ఆటపాటలు ఏవి ?

**33.** రంతిదేవుని చరిత్రం పాఠ్యభాగ కవి ఎవరు ? అతని కాలము, ఇతర రచనలను తెలుపుము.

**34.** (అ) పుట్టతేనియ ..................... నీకారగింప అను పద్యమును పాదభంగము లేకుండా వ్రాయుము.

**లేదా**

(ఆ) హీనుడ .................... బ్రతికింపగదే! అను పద్యమును పాదభంగము లేకుండా వ్రాయుము.

### విభాగము - 3 / SECTION - 3

**ఏవేని రెండు** ప్రశ్నలకు జవాబులను వ్రాయుము. **2x3=6**

Answer **any two** questions.

**35.** రూపకాలంకారం గూర్చి వివరించుము.

**36.** శార్దూల పద్య లక్షణాలను గూర్చి వ్రాయుము.

**37.** విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం గురించి వ్రాయండి.

## భాగము - IV / PART - IV

**(25 మార్కులు) / (25 Marks)**

**అన్ని** ప్రశ్నలకు జవాబులిమ్ము. 5x5=25

Answer **all** the questions.

**38.** (అ) ముసలివాడు పాఠ్యభాగ సారాంశాన్ని వ్రాయండి.

**లేదా**

(ఆ) చదువు పాఠ్యభాగ సారాంశాన్ని వ్రాయండి.

**39.** (అ) నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని రకాల కాలుష్యాల నివారణకు మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటారు ?

**లేదా**

(ఆ) 'నేనే సముద్రమయితే' ..... ఊహించి ఒక వ్యాసాన్ని మీ సొంత మాటల్లో వ్రాయండి.

**40.** తెలుగులోనికి అనువదించుము.

We have rich forests in our country. These forests give us many useful materials. They give us timber for building our houses, ships and boats. They give us fruits and honey. They give shelter to many animals and birds. All these are our wealth.

**41.** క్రింది గద్యమును చదివి ప్రశ్నలకు సమాధానములు వ్రాయుము.

లలితాంబిక 1962లో కేరళలోని తిరువనంతపురంలో జన్మించారు. ఆమె బాల్యం, చదువు తిరువనంతపురంలోనే సాగింది. ఆమె తాతగారు గణిత శాస్త్రవేత్తతో పాటు ఖగోళ శాస్త్రవేత్త కూడా. ఆయన ఇంట్లోనే యంత్రపరికరాలు, లెన్సులు, టెలిస్కోపులు తయారు చేసేవారు. తాతగారి ప్రభావం లలితాంబికపై ఎక్కువగా ఉండేది.

**ప్రశ్నలు :**

**1.** లలితాంబిక ఎప్పుడు జన్మించారు ?

**2.** లలితాంబిక చదువు ఎక్కడ సాగింది ?

**3.** లలితాంబిక తాతగారు ఏఏ శాస్త్రాలలో నిపుణుడు ?

**4.** యంత్రపరికరాలు ఎక్కడ తయారు చేసేవారు ?

**5.** ఎవరి ప్రభావం లలితాంబికపై ఎక్కువగా ఉండేది ?

42. (అ) నీకు నచ్చిన కవి గురించి మిత్రుడు/మిత్రురాలికి లేఖ వ్రాయుము.

**లేదా**

(ఆ) దొంగలించబడ్డ సైకిల్ కోసం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయునట్లు లేఖ వ్రాయుము.

## భాగము - V / PART - V

**(24 మార్కులు) / (24 Marks)**

క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము. **3x8=24**

Answer the following questions.

43. (అ) అబ్రహం లింకన్ పాఠ్యభాగ సారాంశాన్ని వ్రాయుము.

**లేదా**

(ఆ) ధర్మదీక్ష పాఠ్యభాగ సారాంశమును వ్రాయుము.

44. (అ) తరిగొండ వెంకమాంబ పాఠ్యభాగ సారాంశమును వ్రాయుము.

**లేదా**

(ఆ) అతిలోభినెత్తిన చక్రం పాఠ్యభాగ సారాంశమును వ్రాయుము.

45. (అ) జాతీయ సమైక్యత అను అంశంపై వ్యాసమును వ్రాయుము.

**లేదా**

(ఆ) సామాజిక మాధ్యమాలు అను అంశంపై వ్యాసమును వ్రాయుము.

- o O o -